కరపత్రం
తెలుగు దిన పత్రిక
సోమవారం మే 25, 2026

# వేం నరేందర్ రెడ్డి ఎన్నిక రాష్ట్రానికి గర్వకారణం

- ప్రజా సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న నాయకుడు వేం నరేందర్ రెడ్డి
- ప్రజాస్వామ్య హక్కులను బీజేపీ విస్మరిస్తోంది
- ప్రశ్నించే యువత అకౌంట్ల బ్లాక్ చేయడం బీజేపీ అసహన రాజకీయాలకు నిదర్శనం
- వేం నరేందర్ రెడ్డి సన్మానోత్సవ వేడుకల్లో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య






**కరపత్రం ప్రతినిధి చీఫ్ బ్యూరో, మే 24**
వేం నరేందర్ రెడ్డి రాజ్యసభకు ఎన్నిక కావడం రాష్ట్రానికి గర్వకారణమని, ఆయన ఎన్నికతో రాష్ట్ర స్వరం జాతీయ స్థాయిలో మరింత బలంగా వినిపిస్తుందని వరంగల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఆదివారం రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి సన్మానోత్సవ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్‌కు విచ్చేసిన వేం నరేందర్ రెడ్డి కి ఎంపీ పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ..రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వెంటనే బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలను నిరసిస్తూ పార్లమెంట్ మెట్లపై జరిగిన ఆందోళనలో వేం నరేందర్ రెడ్డి తమతో కలిసి పాల్గొనడం శుభసూచికమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న వేం నరేందర్ రెడ్డి గారు రాజ్యసభ సభ్యుడిగా ఎన్నిక కావడం రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు. ప్రజా సమస్యలపై అవగాహనతో పాటు పార్లమెంటరీ వ్యవహారాల్లో అనుభవం కలిగిన నాయకుడిగా ఆయన సేవలు దేశ స్థాయిలో తెలంగాణ స్వరాన్ని మరింత బలంగా వినిపిస్తాయని పేర్కొన్నారు. దేశ ప్రజలకు ఉన్న ప్రజాస్వామ్య హక్కులను బీజేపీ ప్రభుత్వం విస్మరిస్తోందని ఎంపీ విమర్శించారు. "కాక్రోచ్ జనతా పార్టీ" అనే పేరు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుండగానే ప్రశ్నించే యువత అకౌంట్లను బ్లాక్ చేయించడం బీజేపీ అసహన రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. దేశంలో జరుగుతున్న అన్యాయాలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిర్భయంగా ప్రశ్నిస్తున్నారని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాకెట్‌లా ముందుకు దూసుకెళ్తుంటే, ఆ రాకెట్‌కు నిప్పురవ్వలా వేం నరేందర్ రెడ్డి పనిచేస్తున్నారని కొనియాడారు. చిరునవ్వుతో, సహనంతో, అందరినీ కలుపుకొని ముందుకు సాగే నాయకుడు వేం నరేందర్ రెడ్డి గారని పేర్కొన్నారు. భవిష్యత్‌లో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. వరంగల్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకురావడంలో వేం నరేందర్ రెడ్డి గారి కృషి ఎంతో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క, శాసనసభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, జాటోత్ రామ్ చందర్ నాయక్, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- పోస్టర్ ఆవిష్కరణ....
- ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్

**కరపత్రం ప్రతినిధి బ్యూరో, మే 24**



భారత రాష్ట్ర సమితి పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ 8వ డివిజన్ మాజీ అధ్యక్షులు పానుగంటి శ్రీధర్ రూపొందించిన పార్టీ పోస్టర్‌ను ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ ఆవిష్కరించారు. వడ్డేపల్లి నివాసంలో ఆదివారం రోజున పార్టీ నాయకులతో కలిసి ఆయన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కేసీఆర్ గారి నాయకత్వంలో 10 ఏండ్లలో చేసిన ప్రగతిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు శ్రీధర్ చేసిన ప్రయత్నాన్ని అభినందించారు. స్థానిక ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ... పార్టీ బలోపేతానికి, సభ్యత్వ నమోదుకు సంసిద్ధం కావాలని అన్నారు. కార్యక్రమంలో పల్లెబోయిన రమేష్, శ్రీనాథ్, యుగేందర్, కుమార్, రఘువీర్ రెడ్డి, రాకేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు

# ఎస్ఐఆర్ మ్యాపింగ్ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

**కరపత్రం ప్రతినిధి వరంగల్ మే 24**



వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 20వ డివిజన్ పరిధిలో నిర్వహించిన ఎస్ఐఆర్(స్పెషల్ ఎంట్రెన్స్ రివిషన్)మ్యాపింగ్ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తో మహమ్మద్ ఇక్బాల్ బి.ఆర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు.ఎన్నికల ఓటరు వివరాల పరిశీలన,మ్యాపింగ్ ప్రక్రియలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో 79,80,85,86,90 బూత్‌ల పరిధిలోని కాలనీలలో ప్రజలకు ఓటరు జాబితా సవరణలు,కొత్త పేర్ల చేరికలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు,బీఎల్ఏలు,బూత్ లెవల్ అధికారులు బి.ఎల్.ఓ‌స్ ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించారు.ఓటర్ల పేర్లు,చిరునామాలు,పోలింగ్ బూత్ మ్యాపింగ్ తదితర వివరాల్లో ఎలాంటి తప్పులు ఉన్నా వెంటనే సరిచేసుకోవాలని ప్రజలకు సూచించారు.ప్రతి ఓటరు తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకునేలా వివరాలను తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని నాయకులు కోరారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని,ప్రతి ఓటరు అప్రమత్తంగా ఉండి తమ పేరు సరైన పోలింగ్ కేంద్రంలో నమోదైందో లేదో పరిశీలించుకోవాలని తెలిపారు.

# విజయవంతంగా సమర్థ భారత్ కాన్‌క్లేవ్ నిర్వహణ

- వరంగల్ : ఏఐఎస్ఈసీటి ఇండియా ఆధ్వర్యంలో 5వ సమర్థ భారత్ కాన్‌క్లేవ్‌ను మే 22, 2026న




**కరపత్రం ప్రతినిధి బ్యూరో, మే 24**
హైదరాబాద్‌లోని ది మనోహర్ హోటల్‌లో విజయవంతంగా నిర్వహించారు. "వికసిత భారత్ కోసం తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌ను పునఃకల్పన చేయడం, ఏఐ ఆధారిత నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక సమావేశం మరియు సామాజిక వ్యాపారాలు" అనే అంశంపై ఈ కార్యక్రమం జరిగింది.ఈ కాన్‌క్లేవ్‌లో ప్రముఖులు, పరిశ్రమల నాయకులు, విద్యావేత్తలు, నైపుణ్యాభివృద్ధి భాగస్వాములు, వృత్తి శిక్షకులు, సంస్థాగత భాగస్వాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లక్ష్మణ్ కొర్ర హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. భారతదేశ భవిష్యత్‌కు అనుగుణమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, డిజిటల్ సాధికారత ఏఐ, లిటరసీ కార్యక్రమాల ద్వారా జరుగుతున్న కృషిని అభినందించారు.ఈ సందర్భంగా రజత్ చతుర్వేది మాట్లాడుతూ.. ఏఐఎస్ఈసీటి సంస్థను ఇప్పుడు ఏఐఎస్ఈసీటి ఇండియాగా పునఃబ్రాండింగ్ చేసినట్లు తెలిపారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, వ్యాపారారంభం, ఆర్థిక సమావేశం, డిజిటల్ సాధికారత రంగాల్లో దేశ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. అలాగే ఏఐ లిటరసీ మిషన్, యువ ఏఐ ఫర్ ఆల్ వంటి కార్యక్రమాల ద్వారా సమాజంలో ఏఐ అవగాహనను పెంపొందించడంపై సంస్థ దృష్టి సారిస్తున్నట్లు వివరించారు.
విపుల్ శర్మ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాలపై సమగ్ర అవలోకనం అందించారు. స్కిల్ నాలెడ్జ్ ప్రొవైడర్, కస్టమర్ సపోర్ట్ పాయింట్, ఈ టి సి సెంటర్, సలహా సమగ్ర శిక్ష పాఠశాల ద్వారా సంస్థ బలమైన స్థాయిలో సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా కౌశల్ రాత్ (మొబైల్ ఐటీ ల్యాబ్) కార్యక్రమం ద్వారా వెనుకబడిన ప్రాంతాలకు డిజిటల్, నైపుణ్యాధారిత విద్యను చేరవేస్తున్నట్లు వివరించారు. కాన్‌క్లేవ్‌లో భాగంగా కౌశల్ రాత్, యూనిసెఫ్ పీ2ఈ, కౌశల్ వికాస్ యాత్ర తదితర కార్యక్రమాలకు సంబంధించిన పుస్తికలను ప్రముఖులు విడుదల చేశారు. యువతలో నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలను ప్రోత్సహించే ఉద్దేశంతో అభ్యర్థులకు ఆఫర్ లెటర్లు మరియు స్టూడెంట్ కిట్లు కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ కేంద్రాలు, అత్యుత్తమ సేవలు అందించిన వృత్తి శిక్షకులను పురస్కారాలతో సత్కరించారు. నైపుణ్యాభివృద్ధి మరియు విద్యారంగంలో చేసిన విశేష కృషికి గాను ఈ అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరి మహేంద్ర, బి. శ్రీకాంత్, శ్రీనాథ్ గట్టు మరియు విజయలక్ష్మి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.
ఏఐ ఆధారిత నైపుణ్యాభివృద్ధి, సమగ్ర విద్య, వ్యాపారారంభం, డిజిటల్ సాధికారత కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తూ వికసిత భారత్ లక్ష్య సాధనకు కలిసి పనిచేయాలని సంకల్పంతో కాన్‌క్లేవ్ ముగిసింది.

# వేం నరేందర్ రెడ్డి సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**కరపత్రం ప్రతినిధి చీఫ్ బ్యూరో మే 24**





హనుమకొండ హంటర్ రోడ్డులోని డీ కన్వెన్షన్ సెంటర్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇటీవల రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డికి ఘన సన్మానోత్సవ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై వేం నరేందర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు.
ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ వేం నరేందర్ రెడ్డి తనకు అత్యంత ఆత్మీయ సోదరుడని పేర్కొన్నారు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత మొదటగా పరిచయమైన కుటుంబం వేం నరేందర్ రెడ్డి కుటుంబమేనని తెలిపారు. గత 42 ఏళ్లుగా ఆయనతో విడదీయరాని అనుబంధం కొనసాగుతోందన్నారు. వరంగల్ ఎంపీగా డాక్టర్ కడియం కావ్య ఎంపిక కావడంలో వేం నరేందర్ రెడ్డి ప్రోత్సాహం కీలకమని చెప్పారు. డాక్టర్ కడియం కావ్య రాజకీయ ప్రస్థానానికి బాటలు వేసిన వ్యక్తిగా ఆయనకు వ్యక్తిగతంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
దేశానికే ఆదర్శంగా నిలిచే సంక్షేమ పథకాలను తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని కడియం శ్రీహరి అన్నారు. త్వరలో రాష్ట్రంలోని కోటి 10 లక్షల కుటుంబాలకు ఇందిరా కుటుంబ భీమా పథకం ద్వారా రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాల కంటే మెరుగైన సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి సహకారంతో ఉమ్మడి వరంగల్ జిల్లాకు వేల కోట్ల రూపాయల నిధులు మంజూరవుతున్నాయని, ఆ నిధులతో ప్రజలకు మరింత మౌలిక వసతులు కల్పిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు.
ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. దేశంలో కుల, మత విద్వేషాలతో రాజకీయాలు జరుగుతున్నాయని, రాజ్యాంగాన్ని అవమానించే పరిస్థితులు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో కుల, మత వివక్షలు లేని సమాజం రావాలంటే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని, రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలోనూ, దేశంలోనూ కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త కుటుంబ సభ్యుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మంత్రులు కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, జాటోత్ రామ్‌చందర్ నాయక్, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, కార్పొరేషన్ చైర్మన్లు, పీసీసీ ప్రతినిధులు, జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డికి ఘన స్వాగతం

**కరపత్రం ప్రతినిధి వరంగల్ మే 24**



నూతనంగా ఎన్నికైన రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి వరంగల్ జిల్లాకు విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి,వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్,బచ్చు సోమ సుందర్ తదితరులు వేం నరేందర్ రెడ్డికి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొని రాజ్యసభ సభ్యుడికి అభినందనలు తెలిపారు.

# ఘనంగా టీ-పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

**కరపత్రం ప్రతినిధి బ్యూరో, మే 24**





తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ (టీ–పీసీసీ) అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని, ఆదివారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి పాల్గొని మహేష్ కుమార్ గౌడ్కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సాహాలతో వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి మాట్లాడుతూ.. టీ–పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మరింత బలోపేతం అవుతోందని అన్నారు. పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషి కార్యకర్తలకు ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్న మహేష్ కుమార్ గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి మండల కాంగ్రెస్ నాయకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండే ఎండల్లో విద్యార్థులకు పరీక్షల భారం

- కిట్స్ కళాశాల తీరుపై తల్లిదండ్రుల ఆందోళన




**కరపత్రం ప్రతినిధి హనుమకొండ మే 24**
హనుమకొండ జిల్లా హాసన్‌పర్తి వెళ్లే మార్గంలోని ఎర్రగట్టు గుట్ట సమీపంలో ఉన్న కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరుపై విద్యార్థులు,తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఎండాకాలం సెలవుల సమయంలో కూడా ఎంబీఏ విద్యార్థులకు ఉదయం 8 గంటల నుంచే తరగతులు నిర్వహించడం,ప్రస్తుతం పరీక్షల పేరుతో మధ్యాహ్నం 1:40 గంటల వరకు కళాశాలలో ఉండాలని ఆదేశించడం వివాదాస్పదంగా మారింది.రాష్ట్రవ్యాప్తంగా భగభగ మండే ఎండలు కొనసాగుతున్నాయి.పలుచోట్ల 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో మధ్యాహ్న సమయంలో విద్యార్థులు ఇంటికి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కళాశాల నుంచి బయటకు వచ్చిన అనంతరం బస్సులు,ఆటోల కోసం ఎండలోనే నిలబడాల్సి వస్తోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.విద్యార్థుల ఆరోగ్యంపై బాధ్యత ఎవరిదని ప్రశ్నిస్తున్నారు. ఇతర విద్యాసంస్థలు వేసవి సెలవులు ప్రకటిస్తున్న వేళ కిట్స్ కళాశాలలో మాత్రం తరగతులు,పరీక్షలు కొనసాగించడం విమర్శలకు దారి తీస్తోంది.పరీక్షలు నిర్వహించాల్సి వచ్చినా విద్యార్థుల భద్రత,ఆరోగ్యం దృష్టిలో పెట్టుకోవాలని తల్లిదండ్రులు సూచిస్తున్నారు.మండే ఎండల తీవ్రతను పరిగణలోకి తీసుకొని కొన్ని రోజుల పాటు సెలవులు ప్రకటించాలని విద్యార్థులు కోరుతున్నారు. లేకపోతే ఆన్‌లైన్ తరగతులు నిర్వహించాలని,కనీసం ఉదయం వేళల్లోనే పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా వడదెబ్బలపై హెచ్చరికలు జారీ అవుతున్న తరుణంలో కూడా కళాశాల యాజమాన్యం ఎండలను లెక్కచేయకుండా వ్యవహరించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది."చదువు ముఖ్యం.. కానీ విద్యార్థుల ప్రాణాల కంటే కాదు" అని తల్లిదండ్రులు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

